**భారతదేశం-గ్రీస్ ప్రారంభ నౌక సంబంధ భద్రతా సమావేశం,(డిసెంబర్ 11, 2025)**

డిసెంబర్ 11, 2025

భారతదేశం - గ్రీస్ ప్రారంభ నౌక సంబంధ భద్రతా సమావేశం డిసెంబర్ 11, 2025 తేదీన గ్రీస్‌లోని ఏథెన్స్‌లో నిర్వహించబడింది. గ్రీకు విదేశీ వ్యవహారాల శాఖ ఉప మంత్రి రాయబారి అలెగ్జాండ్రా పాపాడోపౌలో ప్రసంగంతో ఈ సమావేశం ప్రారంభమయింది. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి (నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా వ్యవహారాలు) శ్రీమతి మూయిపుయి సయావి నాయకత్వం వహించారు. గ్రీకు ప్రతినిధి బృందానికి రాజకీయ డైరెక్టర్ అయిన రాయబారి ఆండ్రియాస్ ఫ్రైగనాస్ మరియు విదేశాంగ మంత్రిత్వ శాఖ UNSC టాస్క్ ఫోర్స్ అధిపతి, రాయబారి మారియా థియోఫిలి నాయకత్వం వహించారు.

2. మధ్యధరా, ఆర్కిటిక్ మరియు ఇండో-పసిఫిక్ ప్రాంతాలలోని సముద్ర పర్యావరణ పరిస్థితుల పై ఇరు పక్షాలు తమ అంచనాలను పంచుకున్నాయి. ద్వైపాక్షిక సహకారంతో పాటు బహుపాక్షిక వేదికలలో భాగస్వామ్యం ద్వారా ఆర్థిక వృద్ధి మరియు శ్రేయస్సుకు అనుకూలమైన సురక్షితమైన మరియు భద్రమైన సముద్ర వాతావరణాన్ని కొనసాగించడానికి గల మార్గాల పై వారు చర్చించారు. నౌక సంబంధ రంగంలో మెరుగైన అవగాహన, సముద్ర ఆర్థిక వ్యవస్థ యొక్క స్థిరమైన అభివృద్ధి, మానవీయ సహాయం మరియు విపత్తు సహాయం, నౌకాదళ సహకారం అలాగే షిప్పింగ్ రంగాలలో మెరుగైన సంబంధాల ద్వారా నౌక సంబంధ అనుసంధానతను మెరుగుపరచడానికి గల మార్గాలను వారు అన్వేషించారు.

3. సముద్ర రంగంలోని అన్ని విభాగాల్లో ఈ సంబంధాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ఇరు పక్షాలు తమ సమ్మతిని తెలిపాయి మరియు ఈ చారిత్రక ప్రారంభ సమావేశంలో అంగీకరించిన ఫలితాలు సాధించిన అనంతరం పరస్పర సౌకర్యవంతమైన తేదీలో న్యూఢిల్లీలో, తదుపరి రౌండ్ చర్చలను నిర్వహించడానికి అంగీకరించాయి

ఏథెన్స్

డిసెంబర్ 11, 2025